# విరిగిన కలలు

రచన :
కుమారి కోవెలగుంట అరుణ

(గత సంచిక తరువాయి)

సుధ పాలిపోయిన అధరాలపై శుష్క మందహాసం చేస్తూ "మాస్టారూ, ఎంత పిచ్చివారు" అంటూ ఆపి హఠాత్తుగా తన కురులలో వాడిన పూవును అతియత్నం మీదతీసి జీవన్ కు చూపిస్తూ "మాస్టారూ, భవుతికంగా ఈ కుసుమం వాడి తన అందాన్ని ఆకర్షణను కోల్పోయినా, దీనిలోని పరిమళం యింకా నశించలేదని ఆ కుసుమాన్ని ఆఘ్రాణిస్తే పిచ్చివాడని నవ్వుతారు. అంతేకాదు, నీడి అందాన్ని గోల్పయిన ఆ కుసుమాన్ని దయతో చూచేబదులు నిర్దాక్షిణ్యంగా దానిని నేల రాస్తూపోతారు. అలాంటిదే స్త్రీ (ఆమెలోని) శీలం, శీలం అనే పరిమళం వెదజల్లుతున్నంతసేపు ఆ కుసుమాన్ని అందరూ గౌరవిస్తారు, కాని ఏ శాపన శేత్తో ఆ పరిమళమనే శీలం ఏనాడు వాడి కళా విహీనమవుతుందో ఆనాడే దాని జీవితం వ్యర్థం. నా జీవితం అంతే మాస్టారూ, శీలం అనేది అమూల్యమైనది, అదే నాలో శూన్యమైంది. నా ఆత్మ పరిశుద్ధమైనదని మీరు భావించి నన్ను చేబట్టినా ఈ సంఘం మనలని సుఖంగా బ్రతుకనీయదు, ఎంతయినా మానవుడు పరిస్థితుల పరిణామాలకు పూర్తిగా మనోదుర్బలుడు. నా జీవితం ఎలానూ నాశనమైంది, కాని పండంటి మీ జీవితాన్ని కూడా ఎందుకు మలినపరచి నాశనం చేయాలి?" అంది. ఆమాటలకు జీవన్ నిశ్శబ్దంగానే మనసులో రోదించాడు.

హఠాత్తుగా సుధ లేచి తూలుతూనే లోనికి నడిచి తిరిగి క్షణంలో వచ్చింది. ఆమె చేతిలోని మురళిని చూచి విచలితుడయ్యాడు జీవన్. "మాస్టారూ నేనిక బ్రతికేది చాల అల్పకాలమే. ఈ అల్పవ్యవధిలో మీ మధురగానం ఆలపించండి, హాయిగా విని ఈ జీవితం గాలిస్తా" ఆమాటలకు జీవన్ సుడులు తిరిగిన కన్నీళ్ళతో జాలిగా (మురళి) వంక చూచాడు, చిత్రమైన మురళి. మా జీవితాలనే చిత్రంగా కలిపి మమతలను సృష్టించింది, ఒక్కొక్కసారి ప్రాణంలేని వస్తువులుకూడా ప్రాణమున్న వ్యక్తులకు బలీయమైన బాంధవ్యం కల్పించి తను జన్మను చరితార్థం చేసుకుంటాయి, ఈ మురళి కూడా అటువంటిదే.

'మాస్టారూ...ఏమిటలా యోచిస్తారు' వాయించండి మురళి ప్లీజ్...వెక్కుతూ నత్తినత్తిగా అంది జీవన్ బాధగా కనులు మూసుకున్నాడు, "మాస్టారూ, బాధపడుతున్నారా? ఎందుకు? నేను చచ్చిపోతాననా? ఎంత పిచ్చివారు" చావు పుటకలేనిదమ్మ నేస్తమన్నదీ...పాటపాడుతూ కిలకిలా నవ్వింది. జీవన్ ఉలిక్కిపడి సుధ వంక పరీక్షగా చూచాడు. అతనికి తెలియకనే కన్నీరు జారి సుధ చేతిమీదపడ్డాయి. జీవన్ కన్నీరుచూచి జాలిగా వదనం పెట్టి "మాస్టారూ...వాయించండి...మురళి" అంది. జీవన్ గాఢంగా నిట్టూర్చి సుధకు దూరంగా జరిగి విషాదంగా మురళి సుశ్రావ్యంగా వాయించ సాగాడు. సుధ పరవశంతో తలాడిస్తూ కనులర ప్పొడులుచేసి తడబడుతూనే ప్రశంసిస్తూనేవుంది. గానం అలా మృదుమధురంగా కొన్నిక్షణాలు సాగిపోయింది. మురళి ప్రక్కన పెట్టి సుధ వంకచూచి జీవన్ బిగ్గరగా కేక వేసి మూర్ఛపోయాడు. నిలువు గ్రుడ్లువేసి, నాలుక బయటికి జాపి వికృతమైన దేహంతో సుధ తనువు చాలించింది. ఆ స్థితిలో ఆమెను ఏకాళీమాతో అని భ్రమపడవచ్చు. అందాన్ని ఎంతో గొప్పగా శ్లాఘిస్తారు. కాని యిటువంటి స్థితిలో చూడాలి. అందం—వికృతం యివి ఒకదానినుంచి ఒకటి జనించాయి. నిజం చెప్పాలంటే వికృతంనుంచే అందం జనించింది. వికృతాకారంగానున్న సుధనుచూచి చుట్టుప్రక్కల గుమికూడిన జనం ఆమెనుచూచి జడిసి ముందుకుపోవాలంటేనే అధైర్యపడ్డారు. ఒకనాడు ఆ వికృతాకారంలోని అందాన్ని అనుభవించి ఆశించినవాడే ఈనాడు ఆ వికృత దేహాన్నిచూచి చలించిపోయి పిచ్చివానిలాగే కేకలుపెట్టూ పరిగెత్తిపోయాడు. అతను... ఎవరు? ఎవరు? సుధ శరీరాన్ని అపవిత్రంచేసిన నీచుడు, అంతకన్నా అతనినిగూర్చి ఏంకావాలి?

★ ★

చితి కాలుతూంది. మంటలుమింట కెగుస్తున్నాయి చితిలో దహనమవుతున్న సుధ శరీరం వంక చూస్తూ కన్నీళ్ళు కారుస్తున్న జీవన్ మస్తిష్కం మండిపోతూంది. హృదయం వ్యథతో సుళ్ళు తిరుగుతూంది. ఏనాటికైనా మానవుని అంతిమ మజిలీ ఈ స్మశానమే కాబోలు. ఎంత అందమైనదైనా యిలా నామరూపలు లేకుండా బూడిద కావల్సిందే. మానవుని మజిలీ చాల చిత్రమైంది. ఎక్కడో పుట్టి మరెక్కడో పెరిగి యింకెక్కడో తనువు చాలిస్తాడు. సుధకూడా అంతే. మా బంధం అల్పకాలమైనా మానసికంగా చాల కాలం యోచిస్తున్న జీవన్ భుజం పట్టిలాగి ముందుకు నడిపించాడు రంగయ్య. "సుధా! నీ శరీరమనే పుష్పం వాడి మట్టిలో కలిసినా నీ అమర ప్రేమ అనే సూరభం ఈ వాయువీచికలద్వారా ఎప్పుడూ శాశ్వతంగానే నిల్చిపోతుంది. సాధ్యమైతే నా రచనలో నిన్ను యిమిడించి జీవంలేని నీకు జీవాన్ని పోసి నీ జీవితం నలుగురికి విన్పింపచేస్తాను. ఆ భాగ్యం నాకు కల్గించు, అస్పష్టంగా అనుకుంటూ ముందుకు నడిచాడు జీవన్.

★ ★ ★

కథ ముగిసేసరికి తెల తెలవారుతూంది. పక్షుల కలకల రవాలు బండ్ల చప్పుళ్ళు అస్పష్టంగా విన్పిస్తున్నాయి. వ్రాసిన కథను మరోసారి చదివి తృప్తిగా నిట్టూర్చి చిఱునవ్వు చిందిస్తున్న సుధ ఛాయా చిత్రంకేసి చూస్తూ "సుధా...నీ జీవితంలోని కలలన్నీ తిరిగిన కలలేనా? కాదు...మరు జన్మలో సఫలమవుతాయి... నిజం." అస్పష్టంగా అంటూ కన్నీటిని తుడుచుకున్నాడు. సుధ తన కనులతో "మాస్టారూ నా కథ వ్రాయరూ?" అని ప్రశ్నించినట్లన్పించింది. జీవన్ లేచి జీవంలేని ఆ ఫోటోను హృదయానికి గాఢంగా హత్తుకున్నాడు. (సంపూర్ణం)


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 0-40 పైసలు.

సంవత్సర చందా ... రూ. 7-50.

(రెండు ప్రత్యేక సంచికలతోసహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్ బుక్ స్టాల్సులలో దొరుకును.


★

శ్రీ రామకృష్ణ చిత్రవారి "మంచికి మరో పేరు"లో ఎన్. టి. రామారావు, ప్రభాకరరెడ్డి.

★

